అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 04 జూలై 2023 పేజీలు : 04

ప్రశాంతి నిలయంలో గవర్నర్‌కు ఘనస్వాగతం

గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

పుట్టపర్తిటౌన్, జూన్ 03, ప్రభాతవార్త

ప్రశాంతి నిలయంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ప్రశాంతి నిలయంలో ఘనస్వాగతం లభించింది. సోమవారం రాత్రి 08:53 గంటలకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బెంగుళూరు నుండి ప్రత్యేక కాన్వాయ్‌లో పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంకు చేరుకోగా, అక్కడ గవర్నర్‌కు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ ట్రస్ట్ సభ్యులు ఎస్.ఎస్.నాగనంద్, డాక్టర్ మోహన్, శ్రీసత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు నిమిష్ పాండ్య, జాయింట్ కలెక్టర్ టి.ఎస్.చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. గవర్నర్ మంగళవారం ఉదయం ప్రశాంతి నిలయంలో గల సాయికుల్వంత్ సభా మండపంలో శ్రీసత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకోనున్నారు. అనంతరం హీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రధాన మంత్రి నరేంద్రమోడి వర్చువల్ విధానంలో ప్రారంభించనుండగా, ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ పాల్గొననున్నారు. రాష్ట్ర గవర్నర్‌కు స్వాగతం పలికిన వారిలో పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, తహశీల్దార్ నవీన్‌కుమార్, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్పందనలో 627 అర్జీలు

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి , కార్యక్రమానిక హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, జూలై 3 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని స్పందన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో స్పందన కార్యక్రమంలో 627 అర్జీలు వచ్చాయి. జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిఆర్‌ఓ గాయత్రిదేవి, ఆర్డీఓ మధుసూదన్, డిప్యూటి కలెక్టర్లు కేశవనాయుడు, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి తమ సమస్యల పరిష్కారం కోసం స్పందన కార్యక్రమానికి వస్తుంటారన్నారు. అధికారుల బాధితుల సమస్యలను గుర్తించి వెంటనే వారి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. అర్జీదారులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారులకు అర్థమయ్యే విధంగా తప్పులు లేకుండా పరిష్కార నివేదిక పంపాలన్నారు. స్పందన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సత్వరమే క్లియర్ అయ్యేవిధంగా చూడాలన్నారు. ప్రభుత్వం స్పందన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో జిఒ నెంబర్ 69 జారీ చేయడం జరిగిందన్నారు. ప్రతి అధికారి ఈ జిఒను స్పష్టంగా చదివి జిఒలో వున్న మార్గదర్శకాలను అనుసరించి సమస్యలు పరిష్కరించాలన్నారు. స్పందన అర్జీలు క్లియర్ చేసేటప్పుడు పరిష్కార వేదికతో పాటు అర్జీదారునితో మాట్లాడే ఫోటో కూడా అప్‌లోడ్ చేసే అర్జీని క్లియర్ చేయాలని, వివిధ కారణాల వల్ల అర్జీదారుని సమస్య క్లియర్ చేయకపోతే ఎందుచేత పరిష్కరించలేకపోయాము ఈ విషయాన్ని అర్జీదారునికి అర్థమయ్యే విధంగా పరిష్కార నివేదికలో స్పష్టంగా వ్రాయాలని జిఒలో సూచించడం జరిగిందన్నారు. కావునా అధికారులు జిఒలోని మార్గదర్శకాలను అనుసరించి అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలన్నారు. మున్సిపల్, ఎపిఎస్‌పిడిసిఎల్, సర్వే అండ్ లాండ్, తదితర శాఖల ద్వారా వచ్చిన అర్జీలు మెరుగుపడే విధంగా సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కొన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

ఏం మిస్టర్ అనే పిలుపు దూరమైంది..!

- బలవన్మరణానికి పాల్పడిన తాడిపత్రి పట్టణ సీఐ ఆనందరావు - పోలీసు శాఖలో అలజడిరేపిన సీఐ ఆత్మహత్య - సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, ఎస్పీ

సీఐ ఆనందరావు(దాచిన చిత్రం)

బలవన్మరణం పొందిన సీఐ ఆనందరావు

సీఐ కూతురు భవ్యను విచారిస్తున్న డీఎస్పీ గంగయ్య

తాడిపత్రి,జులై3,ప్రభాతవార్త:

కానిస్టేబుల్ నుంచి ఎస్పైల వరకు అందరినీ ఏం మిస్టర్ అంటూ అభిమానంగా పిలిచే తాడిపత్రి పట్టణ సీఐ పిలుపు సోమవారం శాశ్వతంగా దూరమైంది. గత 10 నెలలుగా ఇక్కడ సీఐగా విధులు నిర్వహిస్తున్న సీఐ ఆనందరావు ఆదివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడటం జిల్లా పోలీసు వర్గాల్లో అలజడి రేపింది. రాత్రి విధులు పూర్తి చేసుకొని ఇంటికి వచ్చిన ఆయన అర్ధరాత్రి పడక గదిలోకి వెళ్లి తలుపులు మూసుకొని పైకప్పు ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ సంఘటనకు ముందు ఆయన భార్యతో గొడవపడినట్లు కూడా వాదనలు వినిపిస్తున్నాయి. ఆయన ఉరివేసుకున్న విషయం తెలిసిన కుటుంబ సభ్యులు మృతదేహాన్ని కిందికి దించి తెల్లవారు జామున 3 గంటలకు పోలీసులకు సమాచారమందించారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ గంగయ్య హుటాహుటిన సీఐ ఇంటికి చేరుకొని సంఘటన జరిగిన తీరును కుటుంబ సభ్యులను అడిగితెలుసుకున్నారు. సమాచారమందుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎస్పీ శ్రీనివాసరావు, వైకాపా రాష్ట్రకార్యదర్శి రమేష్‌రెడ్డి తదితరులు సీఐ మృతదేహాన్ని సందర్శించి, వివాదరహితుడిగా పేరొందిన మంచి అధికారిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐ మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం పోలీసులు ఆసుపత్రికి తరలించారు.

:విషాదం నింపిన సీఐ ఆత్మహత్య..!

చిత్తూరు జిల్లాకు చెందిన సీఐ ఆనందరావు 1996 బ్యాచ్‌కు చెందిన ఎస్సైగా పోలీసు శాఖలో ప్రవేశించారు. ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ఆయన తిరుపతి, పులివెందుల,వేముల ఎస్సైగా, రైల్వే కోడూరు సీఐగా విధులు నిర్వహించి మంచిపేరు తెచ్చుకున్నారు. 10 నెలల కిందట తాడిపత్రి పట్టణ సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఆయన నంద్యాల రోడ్డులో నివాసం ఉంటున్నారు. కడప జిల్లాకు చెందిన ఏఆర్ ఎస్సై కూతురును ఆయన వివాహం చేసుకున్నారు. సీఐకి ఇద్దరు కూతుర్లు కాగా ఒకరు ఏవియేషన్, మరొకరు బీటెక్ విద్యను అభ్యసిస్తున్నారు. తమ తండ్రి బలవన్మరణానికి పని ఒత్తిడే కారణమని, గత మూడు నెలలుగా తాడిపత్రిలో విధులు నిర్వహించడం చాలా కష్టంగా ఉందని చెప్పేవారని పెద్దకూతురు భవ్య మీడియాతో పేర్కొనడం గమనార్హం.

:ఒత్తిళ్లు అవాస్తవం..:ఎస్పీ శ్రీనివాసరావు

తాడిపత్రి పట్టణ సీఐ ఆనందరావు మృతికి రాజకీయ, పనిఒత్తిళ్లు ఉన్నాయనడం అవాస్తవమని, కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలే కారణమని తమ ప్రాథమిక విచారణలో తేలినట్లు ఎస్పీ శ్రీనివాసరావు మీడియాతో తెలిపారు. శవపరీక్ష మిగతా 3 లో

సీఐ మృతికి సంతాపం ప్రకటిస్తున్న ఎంపీ గోరంట్ల మాధవ్,సీఐ మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి,కొడుకు మృతదేహంపై పడి రోదిస్తున్న సీఐ తండ్రి

ప్రజల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపండి

– జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

స్పందన అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, జులై 03, ప్రభాతవార్త ప్రతినిధి:

జగనన్నకు చెబుదాం, స్పందనగ్రీవెన్స్‌లలో ప్రజల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తిలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలకు 205 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఇన్‌చార్జ్ డిఆర్‌ఓ, ఆర్‌డిఓ భాగ్యరేఖ, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీర్ శివారెడ్డి, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సమస్యలపై సమీక్షిస్తూ అర్జీలు రీఓపెన్‌కాకుండ ఆఎప్పటికకప్పుడు నాణ్యతగా పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని హెచ్చరించారు. అనంతరం వివిధ అంశాలపై ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని, ఈ నెల 29వ తేది వరకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ప్రధాన్యత భవనాలైన సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లు, సెప్టెంబర్ 15 లోగా షెడ్యుల్ ప్రకారం పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులందరూ తాము పని చేసేకేంద్రాలలోని నివాసముండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్‌కుమార్, పిఆర్ ఎస్ఇ గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, డిఎంహెచ్‌ఓ డా.కృష్ణారెడ్డి, డిసిహెచ్‌ఎస్ డా.ఎం.టి.నాయక్, సోషల్ వెల్ఫేర్ శివరంగ ప్రసాద్, బిసి వెల్ఫేర్ డిడి నిర్మల జ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని, గవర్నర్‌లచే ప్రారంభానికి సిద్ధమైన 'సాయి హీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్ '

ప్రశాంతి నిలయంలో ప్రాంరభానికి సిద్ధంగా ఉన్న 'సాయి హీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్'

పుట్టపర్తి, జులై 03, ప్రభాతవార్త

అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతినిలయంలో నూతనంగా నిర్మించిన 'సాయి హీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్' ప్రారంఛానికి సిద్ధంగా ఉంది. మంగళవారం ఉదయం 10:30 గంటలకు ప్రధానినరేంద్రమోడి, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌లు ప్రారంభిస్తున్నట్లు శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ వర్గాలు తెలియజేశాయి. ప్రధాని వర్చువల్ విధానంలో, గవర్నర్‌నేరుగా పాల్గొని ప్రారంభించనున్నట్లు తెలియజేశారు. సుమారు 15 కోట్లకు పైగా నిర్మాణ వ్యయం చేసి ఈ భవనాన్ని నిర్మించారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు నిర్మించిన అనేక నిర్మాణాలకు తలమానికంగా సర్వాంగ సుందరంగా రూపుదిద్దారు. 56,500 చదరపు అడుగులలో 1300 మందికి పైగా దేశ విదేశీ ప్రతినిధులు ఆశీనులై సమావేశాలు నిర్వహించే సామర్థ్యంతో ఈ భవనం నెలకొల్పారు. ఎన్నో ప్రత్యేకతలు కలిగిన గ్లోబల్ కన్వెన్షనల్ సెంటర్ వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోడి ప్రారంభించి వీడియో కన్ఫారెన్స్ ద్వారా సత్యసాయి భక్తులకు సందేశం ఇవ్వనున్నారు. ప్రాంరభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సోమవారం నాడు రాత్రే పుట్టపర్తి చేరుకున్నారు. ప్రశాంతి నిలయంలో జరుగుతున్న గురుపూర్ణిమ వేడుకల్లో వేలాది మంది దేశవిదేశీ భక్తులు పాల్గొన్నారు. భక్తుల సందడితో ప్రశాంతి నిలయం కిటకిటలాడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ వేడుకలను వీక్షించేందుకు శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ తగిన ఏర్పాటు చేసింది.

పోరపాటు...సరిదిద్దుబాటు

-వార్త కథనానికి స్పందించిన రెవెన్యూ అధికారులు
-వ్యవసాయ కార్మిక సంఘం ఆందోళనతో దిగివచ్చిన అధికారులు
-అరగంటలో అన్‌సెటిల్మెంట్ భూములుగా మార్పు
-వార్తకు ప్రజల అభినందనలు


ఆందోళన చేస్తున్న రైతులతో సిపిఎం నాయకుడు ప్రవీణ్ మాట్లాడుతున్న దృశ్యం

మాట్లాడుతున్న తహశీల్దార్ నాగరాజు

చిలమత్తూరు, జూలై 3 ప్రభాతవార్త

సోమవారం "లేపాక్షి హబ్‌కు అన్ సెటిల్‌మెంట్" భూములు అనే శీర్షికతో జిల్లా ప్రధాన సంచికలో ప్రచురితమైన కథనం ప్రకంపనలు లేపింది. వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనాన్ని చదివి రైతులు ఒక్కసారిగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మూకుమ్మడిగా పెద్దఎత్తున రైతులు తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని వ్యవసాయ కార్మిక సంఘం ఆందోళన చేశారు. వివిధ సమస్యలు, కారణాల వల్ల అన్‌సెటిల్‌లో వున్న 1388 సర్వేనెంబర్‌లు లేపాక్షి నాలెడ్జ్ హబ్‌లోకి ఎలా మార్చారు అంటూ రైతులు కార్యాలయం ఎదుట బైటాయించారు. ఎంపిడిఓ కార్యాలయంలో స్పందనలో వున్న తహశీల్దార్ నాగరాజు ఆందోళన చేస్తున్న రైతులు, వ్య.కా.సంఘం నాయకుల వద్ద చేరుకుని సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. అయితే రైతులు వినకపోగా వాగ్వాదానికి దిగారు. దీనికి తోడు ఈ ఆందోళనకు జనసేన నాయకులు కూడా మద్దతు తెలపడంతో మిగతా 3 లో

వివాదాన్ని పరిష్కరించి అన్‌సెట్‌లో వుంచిన భూముల వివరాలు చూపుతున్న తహశీల్దార్

దళితుల ఇళ్ల పట్టాలు రద్దు చేయించిందికాక బుకాయిస్తావా..

- ఆరోజు పట్టాలు ఇచ్చిన ఐఏఎస్, రెవెన్యూ అధికారులను అవమానిస్తావా.. - ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తీరుపై ధ్వజమెత్తిన మాజీ మంత్రి పరిటాల సునీత - కలెక్టరేట్‌లో బాధిత దళిత కుటుంబాలతో ఆందోళనకు దిగిన సునీత - బి.యాలేరు ఘటనపై కలెక్టర్‌కు ఫిర్యాదు - ఎర్రమట్టి భూ అక్రమాలు, పండ్ల మొక్కల పెంపకం, ఇళ్ల నిర్మాణాల్లో అవకతవకలపై ఆగ్రహం

నిరసన తెలియజేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత, కలెక్టర్‌కు విన్నవిస్తున్న దృశ్యం

అనంతపురం, జూలై 3 ప్రభాతవార్త బ్యూరో

దళితులకు ఇచ్చిన భూములను లాక్కోవడమే కాకుండా పైగా అది అక్రమమని బుకాయిస్తావా అంటూ మాజీ మంత్రి పరిటాల సునీత రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామంలో దళితులకు ఇళ్ల పట్టాలు రద్దు చేయడంపై ఆమె తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే అంశంపై బాధత కుటుంబాలతో కలసి కలెక్టరేట్ ఆవరణంలో ఆందోళనకు దిగారు. మాజీ మంత్రి చేపట్టిన ఆందోళనకు దళిత సంఘాలు, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు ఎంఎస్‌రాజుతోపాటు పలువురు నాయకులు మద్దతు తెలిపారు. రెవెన్యూ భవన్ ఎదుట బైఠాయించి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. పోలీసులు కలుగజేసుకుని ఆందోళన విరమించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో బాధితులతో కలిసి పరిటాల సునీత కలెక్టర్‌ను కలిసి ఆరోజు జరిగిన అంశాల గురించి వివరించారు. పట్టాలురద్దు చేసిన తీరు గురించి కూడా పూర్తిస్థాయిలో ఆధారాలతో సహా చూపారు. ఈ మిగతా 3 లో

పండ్లతోటల పెంపకం పనులు వేగవంతం చేయండి ఎంపిడీఓ దాసానాయక్

బ్రహ్మసముద్రం జూలై 03 ప్రభాతవార్త, : పండ్లతోటల పెంపకం పనులను వేగవంతం చేయాలని ఎంపిడీఓ దాసానాయక అన్నారు.మండల కేంద్రంలోని ఎంపిడీఓ కార్యాలయంలో ఉపాదిహామి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఎంపిడీఓ దాసానాయక్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉపాదిహామి పథకంద్వారా పండ్ల తోటల పెంపకంకు దరకాస్తు చేసుకొన్న రైతుల పొలాలలో పండ్లతోటల పెంపకం పనులను వెంటనే మొదలు పెట్టేలా చదాలని అన్నారు.ఉపాదిహామి పనులలో కూలీలకు దినసరి కూలి పడేలా చూడాలని అన్నారు,ఈ కార్యక్రమంలో ఏపీఓ,ఈసి జయప్రకాష్,టీఏ,ఎఫ్ఏలు పాల్గొన్నారు

దళితులకు న్యాయం చేయండి

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి, జూలై 3 ప్రభాతవార్త : మండలంలోని కొండూరు, కొర్లకుంట దళితుల భూములు 1-బిలో పేర్లు చేర్పించి దళితులకు న్యాయం చేయాలని కోరుతూ కుల వివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రం లేపాక్షి తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బాబుకు వినతిపత్రం అందచేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమయ్య, రమణయ్యలు మాట్లాడుతూ గతంలో దళితులకు పట్టా, పాసుబుక్‌లో పంపిణీ చేయడం జరిగిందని, ఈ భూములు 1-బిలు తొలగించి కుశలవా ఆర్గాన్ ప్రొడక్ట్స్ కంపెనీ రామకృష్ణప్రసాద్ పేరుని ఎక్కించి దళితులను మోసం చేస్తున్నటువంటి పై అధికారులపై చర్యలు తీసుకుని దళితులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆ భూములను ఆక్రమించి సాగుచేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోపాల్, నారాయణ, మల్లికార్జున, గంగాధరప్ప, తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో యువకుడు మృతి

మృతి చెందిన యువకుడు లింగమయ్య

శెట్టూరు, జులై 3 ప్రభాతవార్త : గుండె పోటుతో యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం వెలుగు చూసింది. మృతుడు పడ సాలి లింగమయ్య(38) బంధువులు తెలిపిన వివరాల మేరకు ఉదయం ఇంటి ముందర కూర్చుని మాట్లాడుతుండగా ఉన్నట్టుండి కిందకి పడిపోవడంతో కుటుంబ సభ్యులు చూసే లోపే మరణించినట్లు వారు తెలిపారు. మృతునికి భార్య శివలింగమ్మ, కుమారుడు ఉన్నారు. ఇంటికి పెద్దదిక్కుగా ఉన్న, రోజువారి కూలీ పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషించేవాడు ఇప్పుడు ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. ప్రభుత్వం ఈ కుటుంబాన్ని ఆదుకోవానలి చుట్టుపక్కల ప్రజలు తెలిపారు.

విద్యుత్‌షాక్‌తో వలసకూలి మృతి

మృతిచెందిన ఎర్రిస్వామి

బ్రహ్మముద్రం జూలై 03 ప్రభాతవార్త, : విద్యుత్ షాక్‌తో వలస కూలి మృతిచెందిన ఘటన మండలంలోని కపటనింగనపల్లి గ్రామంలో చోటుచేసుకొంది గ్రామానికి చెందిన కురుభ ఎర్రిస్వామి(32) తనబార్యతో కలిసి బదుకు తెరువుకోసం బెంగుళూరుకు కూలీకోసం వెళ్ళిన ఎర్రిస్వామి అతివారం తాగునీటి పైపులైన్ కోసం పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్టు బంధువులు తెలిపారు. ఇతనికి ఇద్దరు పిల్లలు ఉన్నారు కుటుంబ పెద్ద మరణించడంలో పిల్లలు అనాదలయినారని బంధువులు వాపోయారు.

స్పందనకు స్పందన ఎక్కడ?

- ఎస్సీ,ఎస్టీ జేఏసి నిరసన దీక్ష - ఎస్సీ,ఎస్టీ భూములు దక్కే వరకు పోరాటం ఆగదు - చివుకైనా సిద్ధపడుతాం భూములను వదులము - ఎస్సీ,ఎస్టీ భూముల్లో అక్రమ త్రవ్వకాలు ఆపాలి

దీక్షలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి

కంబదూరు,జూలై 3,ప్రభాతవార్త: కంబదూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ఎస్సీ,ఎస్టీ జేఏసి నాయకులు నిరసన దీక్ష చేపట్టారు. మొదట అంబేద్కర్ విగ్రాహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం దళితుల భూ సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేస్తూ ర్యాలీగా వచ్చారు.ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి,చెలిమప్ప,కంబదూరు మండల అధ్యక్షుడు దాబా రమేష్ మాట్లాడుతూ మండలంలో బడుగు,బలహీల వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.స్పందనలో ఇచ్చిన ఆర్జీలకు వెంటనే పరిష్కారం చూపాలన్నారు.అంబేద్కర్ భవనానికి వెంటనే స్థలం చూపించాలని తెలిపారు.ప్రధానంగా ఆక్రమణకు గురైన ఎస్సీ,ఎస్టీ భూములు దక్కే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు.అంతేకాకుండా మండల కేంద్రంలోని విద్యార్థులకు,జోగులకు సమస్యగా మారిన కాలేజి రస్తాను పరష్కరించాలని దీక్షలో డిమాండ్ చేశారు.గతంలో ఇంటి స్థలాల కోసం తీసుకున్న దళితుల భూములకు ప్రత్యామ్నాయంగా భూములు చూపించకుండా ఏవిధంగా దళితుల భూముల్లో చేస్తారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.నిరసన దీక్షకు స్పందించిన రెవెన్యూ అధికారులు కార్యాలయం నుండి బయటకు వచ్చి సమస్యలను పరష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ దీక్షలో అంకె తిప్పేస్వామి,దొనతిమ్మప్ప, ఓంటారెడ్డిపల్లి నాడరాజు,కురాకులపల్లి గోపాల్, కాపర్లపల్లి గోవిందు,ముద్దినాయనపల్లిమల్లయ్య,జక్కిరుడ్డిపల్లి నరసింహులు, అచ్చంపల్లి నారాయణ,లక్ష్మన్న, పోతన్న,శ్రీనివాసులు, రామాంజనేయులు, శివ, లక్ష్మిదేవి,గంగమ్మ,ముత్యాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో రైతుకు అవమానం

కింద కూర్చున్న రైతు

చిలమత్తూరు, జూలై 3 ప్రభాతవార్త

చిలమత్తూరు తహశీల్దార్ కార్యాలయంలో రైతుకు అవమానకరమైన ఘటన చోటు చేసుకుంది. కార్యాలయంలో రెవెన్యూ అధికారులు ఎవరూ రైతుని పట్టించుకోకుండా అవమానించారు. తహశీల్దార్ చాంబర్‌లో కింద కూర్చున్న ఘటన సోమవారం చోటు చేసుకుంది. రైతులు కార్యాలయాలకు వచ్చినప్పుడు వారిని మర్యాదపూర్వకంగా మండల అధికారులు రైతులను అవమానించకుండా చూడాలని పై అధికారులు చెబుతున్న మండల అధికారులు దాన్ని అమలు చేయడంలో విఫలమవుతున్నారు. మండల తహశీల్దార్ కార్యాలయంలోకి ప్రైవేటు వ్యక్తులు రియల్టర్లు మరియు మధ్యవర్తులు వెళ్లినప్పుడు రాజ మర్యాద చేసే రెవెన్యూ సిబ్బంది రైతులు వచ్చినప్పుడు వారిని ఇష్టానుసారంగా మాట్లాడుతూ అవమానించడం బాధాకరమైన విషయమని మండల ప్రజలు తెలిపారు.

మోక్షానికి మార్గం గురువు

పట్టణంలో బాబా చిత్రపటంతో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

ఊరేగింపులో పాల్గొన్న కమిటీ సభ్యులు బండి క్రిష్టప్ప తదితరులు

డి.హిరేహాళ్ జులై 3 ప్రభాతవార్త : మానవుడి మోక్షానికి గురువు మార్గమని మానవులందరు ఇది గుర్తుంచుకుని గురుభక్తితో మెలగాలని వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు, సాయిబాబా ఆలయ కమిటీ కార్యదర్శి నాయకుల బండి క్రిష్టప్ప తెలిపారు. సోమవారం గురుపౌర్ణమి సందర్భంగా రాయదుర్గం పట్టణంలోని సాయిబాబా దేవాలయం కమిటి సభ్యులతో కలసి బాబా ఆలయంలో గురుపౌర్ణమి పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో కమిటీ సభ్యులు, భక్తులు, భజన మండలి సభ్యుతో సాయంకాలం బాబా చిత్రపటంతో ఆలయం నుండి పట్టణంలోని వినాయక సర్కిల్ వరకు రథోత్సవంతో ఊరేగింపుగా వెళ్ళి తిరిగి ఆలయంకు చేరుకున్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జునునికి మోక్షం ఎలా సిద్ధిస్తుందన్న విషయాలను గీతోపదేశం చేశారిని చెప్పారు. పూర్వం మునులు జ్ఞానసిద్ధి, మోక్షం పొందడం కోసం తపస్సు చేయడం, యజ్ఞ యాగాదులు చేసేవారని ప్రస్తుత తరణంలో మానవులు గువును నమ్ముకుని వారు తెలిపిన జ్ఞాన విషయాలను తూచాతప్ప పాటించి మోక్షానికి మార్గం సుగుమం చేసుకోవాలని తెలిపారు. దైవభక్తితో మహిళా భక్తులు కలశాలతో స్వామివారి ఊరేగింపులో పాల్గొని హరతులిచ్చి తమ భక్తిని చాటుకుంటూ గురువుకు సేవలు చేసుకున్నారు. పలువురు భక్తులు ఊరేగింపులో గురువు రథోత్సవం ముందు ప్రత్యేక భజనలు చేస్తూ బాబా వారి మహిమలు భజన పాటలద్వారి పట్టణ ప్రజలకు, భక్తులకు వినిపించారు. బాబా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలతో పాటు పారాయణాలు చదివి భక్తులకు వినిపంచేలా ఆలయ కమిటి ప్రత్యేక ఏర్పాట్లుచేసి అన్నసంతర్పణ సౌకర్యం కల్పించగా ఆలయ అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు.

చట్టాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

కంబదూరు,జూలై 3,ప్రభాతవార్త: సమాజంలో చట్టాల పట్ల ప్రజలు ప్రతి ఇక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ రాజేష్ పేర్కొన్నారు.కంబదూరు మండల కేంద్రంలో సోమవారం రాత్రి స్థానిక ఆర్డీటీ కాలనీలో ప్రత్యేకంగా అక్కడిప్రజలతో ఆయనమాట్లాడుతూ రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, విధులను తులుసుకోవడం మనందరి బాధ్యత లని తెలియజేశారు. సమాజంలో ప్రజలు నేరాలకు దూరంగా జీవించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

వేధింపులు భరించలేక స్టేషన్‌లో మహిళ ఫిర్యాదు

- కోడూరు తోపు సమీపంలోని టెక్స్‌పోర్ట్ గార్మెంట్స్‌లో ఘటన

చిలమత్తూరు, జూలై 3 ప్రభాతవార్త : నిత్యం పని ఒత్తిడి ఎదురు తిరిగితే చేయి చేసుకోవడం, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం అధికార దర్పంతో పెట్రేగిపోతున్న టెక్స్పోర్ట్ గార్మెంట్స్ హెచ్ఆర్ టీంలో ఓ ఉద్యోగిపై ఫిర్యాదు చేసింది ఓ మహిళా కార్మికురాలు. మహిళ అన్న గౌవరం లేకుండా అగౌరవంగా మాట్లాడితే ఎదురు తిరిగిన పాపానికి తనపై చేయి చేసుకుని దాడి చేసినట్లు ఫిర్యాదులో సదరు మహిళ పేర్కొంది. సమయం అయిపోయినా మొబైల్‌ఫోన్ ఇవ్వకుండా వేధించేవారని, ఎలాంటి పరిస్థితుల్లో అయినా కార్మికుల కష్టాలు హెచ్ఆర్ టీం గుర్తించదని సదరు మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. ఎవరు వారి మాటలు వింటారో వారికేమో అనుకూలంగావుంటూ, వారు కోరినట్లు సహకరించని మహిళలంటే మాత్రం చిన్నచూపుగా చూస్తు పని ఒత్తిడి తెస్తారని వాపోయింది. భర్తలు లేని వారి పట్ల అగౌరవంగా వుంటారని ఆమె ఆవేదన వ్యక్తంచేసింది. తనపైచేయి చేసుకున్న కళ్యాణ్ అనే ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని తాను స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు విచారణ జరిపి బాధితురాలికి న్యాయం చేస్తామని పోలీసులు తెలిపారు. కాగా గార్మెంట్స్‌లో హెచ్ఆర్ హెడ్ మరుస్వామి, ఓ సూపర్‌వైజర్‌లు మహిళల పట్ల దురుసుగా వుంటారని టాక్ వినిపిస్తోంది. పోలీసు ఉన్నతాధికారులు, కార్మికశాఖ సదరు గార్మెంట్స్‌లో ఏమి జరుగుతుందో విచారణ జరపాలని ప్రజలు, కార్మికులు కోరుతున్నారు.

పేదలకు పట్టాలు మంజూరు చేయండి

పెనుకొండ ఆర్డీఒ కార్యాలయంలో వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

లేపాక్షి, జూలై 3 ప్రభాతవార్త : 2013 నుండి ప్రభుత్వ భూమిలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఇళ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని జీవనం చేసుకుంటు న్నారని వెంటనే వారికి ఆ స్థలంలో ఇంటి పట్టాలు మంజూరు చేసి న్యాయం చేయాలని లేపాక్షి మండల కార్యదర్శి శివప్ప డిమాండ్ చేశారు. సోమవారం పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి అధికారికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిపాలన అధికారితో సిపిఐ నాయకులు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ద్వారా మంజూరైన డి పట్టాను కొంత మంది అక్రమ కొనుగోలుదారులు క్రయ విక్రయాలు జరిపారని ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కావడంతో ఆ బంజరు భూమిలో ఇళ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని క్రమక్రమంగా ఇప్పటికే 14 గృహాలు పూర్తిగా 15 మంది పునాదులు వేసుకున్నారని మిగిలిన 8 మంది గుడిసెలు వేసుకుని నివాసం వుంటున్నారని తెలిపారు. అయితే కొంతకాలం క్రితం అక్రమ కొనుగోలుదారులకు సర్వే నెంబర్ 455-2 లెటర్‌లో 1.15 ఎకరాలకు తహశీల్దార్ 1-బి పాసుబుక్కులు మంజూరు చేశారని, వెంటనే వాటిని తొలగించి పేద ప్రజలకు పట్టాలు ఇవ్వాలన్నారు. 2018 నుండి ఈ భూమి కోర్టులో జరుగుతున్నప్పటికి ఇప్పటి తహశీల్దార్ పాసుపుస్తకాలు ఇవ్వడం ఎంతవరకు సమన్యాయమన్నారు. తహశీల్దార్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. స్పందించిన అధికారులు పరిశీలించి న్యాయం చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్ యక్రమంలో సహాయ కార్యదర్శి గౌతమ్‌కుమార్, సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి, గుల్జార్, వెంకటేశప్ప, అనితమ్మ, తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ నివారణ మహోత్సవాలు

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), జులై 03, ప్రభాతవార్త

డెంగ్యూనివారణపై అవగాహనకల్పిస్తున్న దృశ్యం

డెంగ్యూనివారణ మహోత్సవాల సందర్భంగా మండల కేంద్రమైన పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు సోమవారం డాక్టర్ నాగరాజునాయక్ డాక్టర్ జోత్స్న ఆధ్వర్యంలో డెంగ్యూవ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత శుభ్రత, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, దోమల నివారణకు డ్రైడే, ఫ్రైడే, వేపాపొగ వేయడం పాటించి జ్వరాల బారిన పడకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నగేష్, ఎస్‌యుఓ రమణయ్య, స్టాఫ్ నర్సులు అరుణ, అమ్మాజి, ఫార్మసిస్టు నాగవేణి, టిబి సూపర్‌వైజర్ రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీగురుపౌర్ణమి వేడుకలు

ప్రత్యేక అలంకరణలో శ్రీదత్తాత్రేయస్వామి ,ముదిరెడ్డిపల్లిలో శ్రీసాయినాథుడు

హిందూపురం, జూలై 3 ప్రభాతవార్త

వ్యాస భగవానులు జన్మదినం పురస్కరించుకుని నిర్వహించే గురుపౌర్ణమి వేడుకలు హిందూపురం పరిసర ప్రాంతాల్లో సోమవారం వైభవంగా జరిగాయి. శ్రీగుడ్డంరంగనాథస్వామి ఆలయం ఆవరణలో వెలసిన శ్రీదత్తాత్రేయస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, విశేష


పూజల్లో పాల్గొన్న బిజెపి నాయకులు

పూజలు, అలంకరణలు నిర్వహించారు. శ్రీదత్తాత్రేయ హోమం నిర్వహించగా భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. అర్చకులు గోవిందశర్మ, ఆలయ నిర్మాణదారులు నాగరాజు ప్రసాద్, బిజెపి నాయకులు రమేష్‌రెడ్డి, కెవి చలపతి, తదితరులు పాల్గొన్నారు. తదుపరి భక్తులకు అన్నసంతర్పణ చేశారు. అదేవిధంగా నానెప్పనగర్, ముదిరెడ్డిపల్లిలోని శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించారు. హౌసింగ్ బోర్డు, న్యూ హస్నాబాద్, మిట్టమీదపల్లి, డియల్‌రోడ్డు, మోదగేటు ప్రాంతాల్లో వెలసిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో కూడా పూజా కార్యక్రమాల్లో జరిగాయి. కోట ప్రాంతంలోని శ్రీగురుదక్షిణామూర్తి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, విశేషాలంకరణలు చేశారు.

ఐసిడిఎస్ సమస్యల పరిష్కారం కోరుతూ 10,11న కలెక్టరేట్‌వద్ద నిరసనలు

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

పుట్టపర్తిటౌన్, జూన్ 03, ప్రభాత వార్త :

ఐసిడిఎస్ సమస్యలు పరిష్క రించాలని కోరుతూ ఈ నెల 10, 11వ తేదీలలో కలెక్టరేట్ ఎదుట 36 గంటల పాటు ధర్నా నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ అంగన్‌వాడీ యూనియన్, సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం నిరసనలకు సంబంధించిన పోస్టర్లను సిఐటియు కార్యాలయం వద్ద విడుదల చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్.వెంకటేష్, అంగన్‌వాడీవర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు మాబున్నిసా, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శ్రీదేవి, కోశాధికారి సి.శ్రీదేవి తదితరులు మాట్లాడుతూ, అంగన్‌వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా చేపట్టిన నిరసనలో భాగంగా సత్యసాయి జిల్లా కలెక్టరేట్ వద్ద ఈ నిరసనలుచేపడుతున్నట్లు తెలియజేశారు. 48 యేళ్ళ నుండి గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అనేక సేవలు అందిస్తున్న అంగన్‌వాడీలకు ఇప్పటి వరకు ఉద్యోగ భద్రత లేదని, బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన 9 యేళ్ళలో అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించలేదని, నూతన విద్యావిధానం తీసుకువచ్చి అంగన్‌వాడీ కేంద్రాలు కుదించేందుకు పూకుంటున్నారని ఆరోపించారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌అరుణ్ బాబుకు ఐసిడిఎస్ పిడికి వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాళ్ళు చంద్రకళ, లావణ్య, సుశీల, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

జువైనల్ జస్టిస్ బోర్డులలో సోషల్ వర్కర్లుగా సేవలందించేందుకు దరఖాస్తు చేసుకోండి

పుట్టపర్తిరూరల్, జులై 03, ప్రభాతవార్త :

బాలల సంక్షేమము మరియు సంస్కరణ సేవల శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయబడ్డ జిల్లాలోని ఛైర్‌పర్సన్‌లు, ఛైర్మన్‌లు, మెంబర్లు,జువైనల్ జస్టిస్ బోర్డులలో సోషల్ వర్కర్ మెంబర్లుగా సేవలు అందించేందుకు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని అదనపు జిల్లా పర్యవేక్షణ అధికారి ఎస్.ఖలీల్ బాషా ఓ ప్రకటనలో కోరారు. ఈ మేరకు ఆయన తెలియజేస్తూ జూన్ 14వ తేదిన వివిధ పత్రికలలో ఇందుకు సంబందించిన ప్రకటనలు జారీ చేయడం జరిగిందని, ఈ నోటిఫికేషన్‌లలో భాగంగా కొత్తగా ఏర్పడిన జిల్లాలతోపాటు పూర్వపుజిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదా వరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, ప్రకాశం, అనంతపురంజిల్లాల్లో ప్రస్తుతం పని చేస్తున్న వేల్ఫేర్ కమిటీలలో మరియు జువైనల్ జస్టిస్ బోర్డులలో ఖాళీలను భర్తీ చేయుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించినట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను నిర్దేశిత ప్రోఫార్మాలో వారి క్రెడెన్షియల్స్ కాపీలతో ఈ నెల 13వ తేదిలోగా విజయవాడలోని ఆ శాఖ డైరెక్టర్‌కు పంపాలన్నారు. విద్యార్హతలు, అనుభవం, ఎంపిక విధానం తదితర వివరాలను http://wdcw.ap.gov.in/ అనే వెబ్‌సైట్‌లో నోటిఫికేషన్ కాలమ్ నుండి పొందవచ్చన్నారు. దరఖాస్తులు స్పీడ్ పోస్టు, లేదా రిజిష్టర్ పోస్టు ద్వారా మాత్రమే పంపాలని, ఈ-మెయిల్ ద్వారా, అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు స్వీకరించబడవన్నారు. కావున 35 నుండి 65 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, పిల్లల సేవలలో అనుభవంతో పాటు ఇతర అర్హతలు కలిగిన అభ్యర్థులందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తులను డైరెక్టర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ జువైనల్ వెల్ఫేర్ కరెక్షనల్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ జువైనల్ కరెక్షన్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డర్, ఆంధ్రప్రదేశ్, విజయవాడ కార్యాలయంకు పంపవలసిందిగా ఆయన కోరారు. అభ్యర్థులు తదుపరి సమాచారం కావాల్సిన యెడల ఎస్.ఖలీల్ బాషా అదనపు జిల్లా పర్యవేక్షణ అధికారి, పెనుకొండ శ్రీసత్యసాయిజిల్లా ఫోన్ నెంబర్ 9703085950 నెంబర్‌కు సంప్రదించాలని ఆయన కోరారు.

సాయిబాబాను దర్శించుకున్న ప్రభుత్వ విప్ కాపు

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

కణేకల్లు, జూలై 3,ప్రభాతవార్త: గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని కణేకల్లు పట్టణం నమీవంలోని కొత్తపల్లి రోడ్డు ప్రాంతంలో ఉన్న శ్రీ శిరిడి సాయి బాబా దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఉదయం నుండి షిరిడి సాయి బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రాయచద్రారెడ్డి సాయి బాబాను దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాయదుర్గం ప్రజలందరు సంతోషంగా,సుభిక్షంగా అనందంగా గపపాలని బాబాను కోరుకున్నట్లు విప్ కాపు రాయచంద్రారెడ్డి తెలిపారు.గురుపౌర్ణమి సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది.ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ విచ్చేసిన భక్తులకు ఉచిత అన్నదాన ప్రసాద కార్యక్రమాలు చేపట్టారు.

స్పందనకు 36 పిటిషన్లు

సమస్యలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, జులై 03, ప్రభాతవార్త : శ్రీసత్యసాయి జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్‌పి ఎస్.వి. మాధవ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి 36 వినతులు స్వీకరించారు. ముఖ్యంగా రస్తావివాదాలు, కుటుంబ కలహాలు, కట్నం, భర్త, అత్తారింటి వేధింపులు, ఉద్యోగ మోసాలు, సైబర్ నేరాలు, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు తదితర వాటిపై వినతులు వచ్చిట్లు తెలియజేశారు. ఎస్‌పి ఎస్.వి.మాధవరెడ్డి స్వయంగా బాధితుల సమస్యలను అడిగి తెలుసుకొని నేరుగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో సంభాషించి త్వరగా పరిష్కరించాపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పితో పాటు అదనపు ఎస్‌పి విష్ణు, దిశ డిఎస్‌పి వరప్రసాద్, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతి నిలయంలో అంగరంగ వైభవంగా గురుపూర్ణిమ వేడుకలు

- వేలాదిగాతరలివచ్చిన భక్తులు

ప్రశాంతి నిలయంలో గురు పూర్ణిమ వేడుకల దృశ్యాలు

పుట్టపర్తి, జులై 03, ప్రభాతవార్త : విశ్వగురువు శ్రీసత్యసాయి సన్నిధి ప్రశాంతి నిలయంలో గురుపూర్ణిమ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం పుట్టపర్తిలోని సాయి కుల్వంత్ సభా మందిరం నందు బాబా మహాసమాధి చెంత ఆశేష భక్తజనం విశేష వేడుకలను నిర్వహించారు. ఉదయం 08 గంటలకు వేదపఠనం మంత్రోచ్చారణలతో వేడుకలు ప్రారంభించారు. గురువందనం చేస్తూ ఆరాధ్యదైవం సత్యసాయిని భక్తి గేయాలతో పనులతో కీర్తించారు. శ్రీసత్య సాయి గ్లోబల్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ మినిష్ పాండే, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యుడు నాగానందలు భక్తులను ఉద్దేశించి సుదీర్ఘ ప్రసంగాలు చేశారు. సత్య, ధర్మ, శాంతి ప్రేమ అహింస అనే సద్గుణాలను ప్రపంచ వ్యాప్తంగా ఉండే సాయి భక్తుల మదిలోనాటిన విశ్వగురువు సత్యసాయిఅన్నారు. ఆయన చూపిన మార్గంలో భక్తకోటి నడుచుకోవడమే శిరోధార్యం అన్నారు. ఉదయం సాయంత్రం ఆధ్యాత్మిక సాంస్కృతిక భక్తి విభావరి కార్యక్రమాలు నిర్వహించారు. కళాకారులను సత్కరించారు. భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

వైకాపా బలోపేతానికే గ్రామాల పర్యటన

- కొత్తకోట సోమశేఖర్ రెడ్డి

జగనన్న సురక్ష పేదప్రజలకు రక్ష

జగనన్న సురక్ష కార్యక్రమంలో నామమాత్రంగా ఉంటున్న టీం1 అధికారి ఎంపీడీఓ వై.పుల్లయ్య. కార్యక్రమానికి హాజరు కాని ఎంఈఓ వెంకటస్వామి

అనంతపురం రూరల్,జూలై 03 ప్రభాతవార్త:

జగనన్న సురక్ష పథకం పేదప్రజలకు ఎంతో రక్ష ఈ పథకంతో ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రజలకు మరింత చేరువ కావడం జరుగుతుందని మండల కన్వీనర్ గోవిందరెడ్డి,సర్పంచ్ ప్రశాంత్‌కుమార్,ఎంపిటిసి రాగే రేవతి పెద్దప్ప,అధికారులు వై.పుల్లయ్య తెలిపారు.జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహణకు మండలంలో మూడు టీంలుగా విభజించడం జరిగింది టీం 1 అధికారులు ఎంపిడిఓ, ఎంఈఓ,డిఎస్‌డిటీలు కందుకూరులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించాలి ఈ కార్యక్రమానికి ఎంఈఓ వెంకటస్వామి జరుకాలేదు. ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి సాయంకాలం 5 గంటల అధికారులు అందరు ఉండి ప్రజల సమస్య లు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు కాని టీం 1 అధికారి వై.పుల్ల య్య కేవలం 2 గంటలు మాత్రమే నామమాత్రంగా ఉండి ప్రజలకు ప్రభుత్వం అందించే పత్రాలను అందజేసి వెళ్లిపోవడంతో అక్కడికి వచ్చిన ప్రజలు టీం అధికారులు అందరు అప్పుడే వెలిపోవడం జరుగుతుందే మన సమస్యలు ఎవరు పరిష్కరిస్తారని గుసగుసలాడుకోవడం జరిగింది. సోమవారం జగనన్న సురక్ష కార్యమ్రంను కందుకూరు సచివాలయం2లో సర్పంచ్ ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన అధికారులు నిర్వహించి జగనన్న సురక్షలో11 సేవలకు ధరఖాస్తు చేస్తున్న వారికి మంజూరు పత్రాలను అందజే శారు.ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి మంచి జరగాలన్న ఉద్యశ్యంతో సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ పదజకం ను ప్రవేశ పెట్టడం జరిగిందని అర్హులైన ఏ ఒక్కరూ కూడా ఫలానా సేవలు, ఫలానా పదజకం లబ్ది అందలేదనిచెప్పే అవకాశం ఉండకూడదని వారం రోజులు పాటు ప్రతి ఇంటీకి వచ్చి మీ సమస్యలు తెలుసుకుని ఈ పదజకంలో 11 రకాల సేవలు ప్రజలకు ఉచితంగాఅందివడం జరుగుతుం దనికుల, ఆదాయ, జనన, మరణ, వివాహా,కుటుంబ సభ్యుల, ధ్రువీకరణ పత్రాలు, మ్యుటేషన్ లా వాదేవీలు, ఆధార్‌కు పోన్ నెంబర్ అనుసంధానం, పంట సాగు హక్కు కార్డు,కొత్త రైస్ కార్డు ,హౌస్ హోల్డ మాపింగ్ గల11 రకాల సేవలు ప్రజలకు ఎటువంటీ రుసుం లేకుండా అందివడం జరుగుతుందని వారం రోజుల పాటు ప్రతి ఇంటీకి తిరిగి తెలపడంతో ఆ సేవలకు ధరఖాస్తు చేసుకున్న వారికి నేడు అర్హులైన వారికి ప్రభుత్వం అందిస్తున్న సేవల పత్రాలను అందివడం జరిగిందన్నారు. ఈ పథకం ప్రజలకు మరింత రక్షగా ఉంటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత చేరువ చేయడం జరుగు తుందని కావున ఈ పథకంను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవా లన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి గుజ్జల వరలక్ష్మి ఈశ్వరయ్య,వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుబ్బారెడ్డి, సిఎస్‌డిటీ భాష పంచాయితీ కార్యదర్శినరసింహారెడ్డి, జయ చంద్రారెడ్డి,ఉప సర్పంచ్ ఓబిలేసు, లింగమయ్య,చిన్న వెంకటప్ప,సుధీర్‌రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, సచి వాలయ కార్యదర్శి పరమేశ్వరరెడ్డి, విఆర్‌ఓలు గోవింద నాయక్, పురుషోత్తమరెడ్డి, సచివాలయ కన్వీనర్లు రాఘవరెడ్డి, నరేష్‌రెడ్డి, గృహాసారథులు, సచివాలయ సిబ్బంది,వలంటర్లీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సర్పంచ్ ప్రశాంత్‌కుమార్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే సీఎం జగన్ సంకల్పం

- వైఎస్ఆర్ సురక్షతో అర్హులందరికీ న్యాయం చేయండి - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, జులై 3 ప్రభాతవార్త

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్బన్ఎ మ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి పాల్గొన్నారు. అదే విధంగా రెండో డివిజన్ పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపి తలారి రంగయ్య సైతం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సభలలో ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నా లుగేళ్ల పాలనలో అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ ప్రజా మన్ననలు పొందు తున్నారన్నారు. ఏ ఒక్కరికీ సాంకేతిక కారణాల వల్ల సంక్షేమ పథకాలు దూరం కాకూడదన్నదే ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు. అందులో భాగంగానే వైఎస్ ఆర్ సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టి ఇంకా ఎవరైనా వారిని గుర్తించి ప్రక్రియను చేపడుతున్నారన్నారు. వీటితోపాటు 11 రకాల సర్టిఫికెట్లను కూడా ఉచితంగా అందిస్తున్నారన్నారు. గత టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీలు చెప్పిన వారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందేవ న్నారు. నేడు సచివాలయ వ్యవస్థ, వార్డు వాలెంటీర్ వ్యవస్థ ద్వారా అవినీతి రహితంగా ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ప్రజలకు మేలు చేస్తున్న సీఎం జగన్‌కు అండగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, ఆర్టిసి రీజనల్ కోఆర్డినేటర్ మాల్యవంతం మంజుళలతోపాటు మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, కార్పోరేటర్లు బాలాంజినేయులు, నాగమణి, సుమతి, జేసిఎస్ కన్వీనర్లు లక్ష్మన్న పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

వైభవంగా శ్రీ రుక్మిణీ సమేత పాండురంగస్వామి రథోత్సవం

- వేలాదిమంది భక్తుల కోలాటాల మద్య ఉట్లపరుష.

పామిడి, జులై 03 ప్రభాతవార్త

శ్రీ విఠోబ స్వాముల బ్రహ్మోత్సవాల్లో బాగంగా శ్రీ భావసార క్షత్రీయ, శ్రీరంగ సుభేఫిర్కా వారి ఆధ్వర్యంలో సోమవారం శ్రీ రుక్మిణీ సమేత పాండు రంగస్వామి రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయంలో ప్రత్యేక పూజలను చేపట్టి రథాన్ని లాగుతూ రథోత్సవాన్ని ప్రారంభించగా వేలాదిమంది భక్తాదుల కోలాహాల మద్య ఉట్లపరుషను నిర్వహించారు. అంతకుముందు అలయంలో ప్రత్యేకాలంకరణలో దర్శనమిస్తున్న స్వాముల వారిని దర్శించుకున్న ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు, వైసీపీ నాయ కులు జోజోడే కుమార్, రఘువీర్ రావు పూజలు చేపట్టారు. మేళతాలాలు, డప్పు వాయిద్యాలతో శ్రీ రుక్మిణీ సమేత పాండు రంగస్వాముల వారిని పురవీ ధుల్లో ఊరేగించగా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులు నృత్యాలను చేస్తూ గేయాలను ఆలపించటం పలువురిని ఆకట్టుకుంది. ప్రతిఏటా ఆశాడమాసంలో పౌర్ణమి రోజున ఇక్కడ ఉట్లు కొట్టడం భావసారక్షత్రియ కులస్థుల ఆచార వ్యవహారాల్లో ఒక ప్రక్రియగా కొనసాగుతోంది. ఉట్లమాను వద్ద పాలు, పెరుగు, అటుకులు, తేనే, అరటిపండ్లను ఉంచి ప్రత్యేక పూజలను నిర్వహించి భక్తులు ఉట్లను పగుల గొట్టారు. మహారాష్ట్రలోని పండరీపురం, ఆంధ్రప్రదేశ్‌లోని పామిడిలో పౌర్ణమి రోజున ఉట్లతేరు ఉత్సవాలను భావసార క్షత్రీయులు ఘనంగా నిర్వహిస్తారు. గత నాలుగు రోజులుగా వివిధ వాహన సేవల్లో దర్శనమిచ్చిన శ్రీ రుక్మిణీ సమేత పాండు రంగస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన బ్రహ్మ రథంపై పురవీధుల్లో ఊరేగించగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేపడుతూ స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. శ్రీ పాండురంగస్వామి దేవాలయాల్లో స్వాముల వారిని దర్శించుకున్న వివిధ రాష్ట్రాల భావసారక్షత్రీయ కులస్థులతో కిటకిట లాడగా అక్కడ పండుగ వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాం చనీయ సంఘ టనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు. ఈకార్యక్రమంలో శ్రీ రంగ సుభేఫిర్కా భగవాన్‌దాస్ దేవాలయం, శ్రీ రంగ సుభేఫిర్కా భావసార క్షత్రీయ సమాజ్ కమిటీ సభ్యులు, వివిద రాష్రాల నుండి వచ్చిన భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

శ్రీ రుక్మిణీ సమేత పాండురంగస్వామి రథోత్సవం వద్ద లిఖిత, వీరాంజనేయులు

ఉట్లు పగులగొడుతున్న భావసార క్షత్రీయ కులస్థులు.

గిరిజన సంక్షేమ శాఖలో హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలి

- స్పందనలో ఏపిఎస్ఎ వినతి

అనంతపురం న్యూటౌన్, జులై 3 ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ శాఖలో హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపిఎస్ఏ జిల్లా కార్యదర్శి అబ్దుల్ ఆలం సోమవారం స్పందనలో అర్జీ ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి అనంతపురం, కదిరి, గోరంట్ల, పెను కొండ ఈ నాలుగు గర్ల్స్ స్కూల్స్‌లో పురుషులు ప్రిన్సి పాల్‌గా, ఒకరిద్దరు నాన్ టీచింగ్ సిబ్బందిగా పురుషులే పనిచేస్తున్నారన్నారు. గత ఏడాది ఏప్రిల్‌లో గిరిజన రెసిడెన్షియల్ స్కూల్‌లో పని చేస్తున్న పురుష టీచర్ విద్యార్థినిలతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని స్థానిక పత్రికల్లో కథనాలు ప్రచురితం అయ్యి ఈ సంఘటన ఏపి హైకోర్టులోని జువైనల్ జస్టిస్ కమిటీ పరిగణంలోకి తీసుకుపోయి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అప్పటి ప్రిన్సిపాల్ సెక్రెటరీ కాంతిలాల్‌కి ఆదేశించి అన్ని జిల్లాల గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ హైకోర్టులో జువైనల్ జస్టిస్ కమిటీ ఆదేశాలు మేరకు ఈ నాలుగు గర్ల్స్ రెసిడె న్షియల్ స్కూళ్లలో పురుష ఉద్యో గులను బదిలీ చేసి మహిళ ప్రిన్సి పాల , టీచింగ్ సిబ్బందిని తీసు కొస్తే ఎలాంటి సమస్య ఉండదని ఆల్ ఇండియా స్టూడెంట్ అసోషియేషణ్ ఎఐఎస్ఎ తరపున కోరుతున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్, నగర నాయకులు అమీన్, నితీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న ఎఐఎస్ఎ నాయకులు

వైఎస్ఆర్‌సిపి రాజ్య సభ సభ్యులు విజయసాయిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్‌టిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జులై 3 ప్రభాతవార్త

వైఎస్ఆర్ సిపి రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వైఎస్ఆర్‌సిపి అనుబంధ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు వేణుంభాకం విజయసాయిరెడ్డిని ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్‌టిఎఫ్ వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఓబుళపతి ఆధ్వర్యంలో కలిసి దుశ్శాలువా కప్పి పుష్ప గుచ్చం ఇచ్చి అభిన ందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు హెచ్.గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు వి.రెడ్డి శేఖర్‌రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టివి.రమణారెడ్డి, రాష్ట్ర కోశాధికారి వి.రాజమోహన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా ప్రసాద్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ వయోజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వైఎస్ఆర్ టిఎఫ్ నాయకులు ఉద్యోగ, ఉపాధ్యాయులు సమ స్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడానికి కృషి చేయాలని విజయసాయిరెడ్డిని కోరారు. అందుకు విజయసాయిరెడ్డి స్పందించారు అని వైఎస్ఆర్ టిఎఫ్ ఫెడరేషన్ నాయకులు తెలిపారు.

విజయసాయిరెడ్డిని సన్మానిస్తున్న వైఎస్ఆర్‌టిఎఫ్ నేతలు

మోక్షిత్ స్కూల్‌లో గురుపౌర్ణమి వేడుకలు

అనంతపురం న్యూటౌన్, జులై 3 ప్రభాతవార్త

.స్థానిక విన్సెంట్ ఫెర్రర్ నగర్‌లోని శ్రీషిర్డిసాయి మోక్షిత్ పాఠశాలలో గురుపౌర్ణమి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాలలో వెలసిన శ్రీషిర్డిసాయినాథునికి పూజారి కార్యక్రమాలు నిర్వహించి పిల్లలందరికీ తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె.సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. గురు వు అంటే అజ్ఞాన చీకటిని తొలగించి జ్ఞానమనే దీపాన్ని వెలిగించేవాడని, ప్రతి వ్యక్తికి తన తల్లి మొదటి గురువు అని అందువల్ల ప్రతి ఒక్కరూ తమ తల్లిని గౌరవించి పూజించాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.లక్ష్మిను బ్బారెడ్డి మాట్లాడుతూ.. మన గురువుల్ని పూజించడం మన మొదటి కర్తవ్యం అని మనం ఎంత ఎత్తుకు ఎదిగినా వారిని మరవకూడదని పిల్లలందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గురుపౌర్ణమి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

పోలీసు 'స్పందన'లో 129 పిటీషన్లు

అర్జిదారులతో సమస్యను అడిగి తెలుసుకుంటున్న ఎస్పీ కె.శ్రీనివాసరావు

సమస్యను విన్నవించేందుకు వచ్చిన అర్జిదారులు

అనంతపురం జులై 3, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన స్పంద నలో 129 పిటీషన్లు వచ్చాయి. జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన ప్రతి పిటీషనరులో జిల్లా ఎస్పీ ముఖాముఖిగా మాట్లాడారు. జుమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడారు. నిర్దేశిత గడువులోగా పిటీషన్లకు పరిష్కారం చూపాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయభాస్కర్‌రెడ్డి, జి.రామకృష్ణ, సెబ్ సిఐ ఇందిర, టెన్నికల్ ఎస్ఐ సుధాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్‌లో రెండు ఉద్యోగాలకు నోటిఫికేషన్

ఐసిడిఎస్ పీడీ శ్రీదేవి

అనంతపురం జులై 3, ప్రభాతవార్త ప్రతినిధి,

ఐసిడిఎస్ అనంతపురం శాఖ లో రెండు పోస్టులకు నోటి ఫికేషన్ విడుదల చేసినట్టు జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికా రిత ప్రాజెక్టు డైరెక్టరు శ్రీదేవి తెలిపారు. సోమవారం నోటిఫికే షన్ విడుదల చేసినట్టు ఆమె తెలిపారు. జిల్లా ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఉద్యోగం, జిల్లా ప్రాజెక్టు అసిస్టెంట్ ఉద్యోగానికి రెండు పోస్టులకు నోటిఫికేషన్ విడుదల అయ్యిం దన్నారు. కోఆర్డినేటర్ పోస్టుకు కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలలో డిగ్రీ లేదా డిప్లమా కలిగి ఉండాలని తెలిపారు. అప్లికేషన్ మెయింటెన్స్, సపోర్ట్‌లలో కనీసం రెండు సంవత్సరాలు పని చేసిన అనుభవం కలిగి ఉండాలని అన్నారు. తెలుగు భాషను రాయడం, చదవడం స్పష్టంగా రావాలని అన్నారు. ఉద్యోగ రీత్యా జిల్లా అంతటా ప్రయాణం చేయుటకు సంసిద్ధలై ఉండాలన్నారు. జిల్లా ప్రాజెక్టు అసిస్టెంట్ పోస్టుకు మేనేజ్మెంట్, సోషల్ ససెన్స్, న్యూట్రిషన్‌లలో డిగ్రీ ఉండాలన్నారు. టీం సభ్యులకు శిక్షణ ఇవ్వడం, పర్యవేక్షించడంలో కనీసం రెండు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలన్నారు. పైన తెలిపిన పోస్టులకు కాంట్రాక్టు పద్ధతిన ఒక సంవత్సరం పాటు భర్తీ చేయబడునని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఈ నెల 12వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు ఐసిడిఎస్ కార్యాలయానికి సంప్రదించాలని తెలిపారు.

స్మశాన వాటికను చూపించాలని తహశీల్దార్ కార్యాలయంలో గ్రామస్తులు ధర్నా

బుక్కరాయసముద్రం, జూలై 3 ప్రభాతవార్త

దండువారిపల్లి గ్రామానికి స్మశానవాటికను చూపించాలని సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో గ్రామస్తులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగ గ్రామస్తులు మాట్లడుతు దండువారిపల్లి గ్రామంలో స్మశానవాటికకు ప్రభుత్వ భూమి 1.17 సెంట్ల భూమిని అప్పట్లోనే కేటాయించారు.ఈ క్రమంలో స్మశాన వాటిక చుట్టు పక్కల ఉన్న రైతులు వాటిని ఆక్రమించు కొన్నారు.పోవడానికి దారికూడ లేకుండ చేశారు గ్రామంలో ఎవరైనా చనిపోతే పూడ్చడానికి చాల ఇబ్బందులు పడుచున్నారు.స్మశాన వాటికను ఆక్రమించుకున్న.ఈ విషయంపై ప్రజాప్రతినిదులు,కలవడంతో సంబందిత రెవెన్యూ అదికారులకు ఆదేశాలు జారిచేశారు.రెవెన్యూ అదికారులు సర్వేచేసి భూమి హద్దులు చూపించి రాళ్ళను పూడ్చడంతో ఆక్రమించుకున్నవారు పూడ్చిన రాళ్ళను తొలగించారు. వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని గ్రామానికి స్మశాన వాటిక చూపించాలని గ్రామస్తులు కోరుచున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు టిడిపి నాయకులు బండి ఆదినానాయణ,సిపిఐ నాయకులు నారాయణస్వామి,బండి రామక్రిష్ణ, మండల కార్యదర్శి మర్రిస్వామి,వెంకట్‌తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటి తహశీల్దార్ నారాయణస్వామి తో మాట్లడుతున్న గ్రామస్తులు

యోగా తో ఆరోగ్యంగ జీవించవచ్చ ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం, జూలై 3 ప్రభాతవార్త

యోగా తో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగ జీవించవచ్చని ఎంపీపీల జిల్లా సంఘం గౌరవ అధ్యక్షులు ఎంపీపీ దాసరి అన్నారు. సోమవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి,రాష్ట్ర విద్యా సలహాదారులు ఆలూరి సాంబశివారెడ్డి ఆదేశాల మేరకు అంగన్వాడి సిబ్బం దికి ఉచిత యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు యోగా చేయడంతో ప్రతి మనిషికి ఎన్నో ఆరోగ్య సమస్యలనుండి రక్షించుకోవచ్చును.ప్రతి మనిషి ఆర్యోంగ ఉండవచ్చను ప్రతి ఒక్క ప్రతి రోజు కొంత సమయాన్ని యోగా కొరకు కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు ఐసిడిఎస్ సిడిపిఒ ఉమాశంకరమ్మ,యోగా గురువు నరేష్,అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యోగా చేస్తున్న ఎంపీపీ,అంగన్వాడి సిబ్బంది

ఘనంగా యువ నాయకుడు పుట్టినరోజు వేడుకలు

బుక్కరాయసముద్రం, జూలై 3 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని సొసైటి ఆవంణంలో శింగనమల నియోజకవర్గం వైఎస్ ఆర్సీపీ యవనా యకుడు ఆలూరి ఎర్రిస్వామిరెడ్డి జన్మదినవేడుకలు వైసిపి ముఖ్య నాయకులు,కార్యకర్తలు కేక్ కటచేసి ఘనంగా జరుపుకున్నారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని నాయ కులు కార్యకర్తలు కోరుకుంటున్నారు.రోటరీపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు వజ్రం గంగరాజు ఆధ్వర్యంలో అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కా ర్యక్రమంలో మాజి ఎంపీపీ రాజశేఖర్‌రెడ్డి,సింగిల్‌విండో అధ్యక్షులు గువ్వల పెద్దవెంకటరెడ్డి, మండల ఇన్‌చార్జి ఆలూరి రమణరెడ్డి,జడ్పిటీసీ నీలం భాస్కర్, సర్పంచు పార్వతి, వైస్ ఎంపీపీ2 లక్ష్మినారాయణ, ముత్యాలు శీనా, కాలవ నారాయణస్వామి,పూల నారాయణస్వామి, గంగరాజు,మండల ఎస్సీ సెల్ కన్వీనర్ వరికూటి కాటమయ్య,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్‌చేస్తున్న నాయకులు

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

పామిడి, జులై 03 ప్రభాతవార్త

పట్టణంలోని పెన్నానది పరివాహక ప్రాంతంలో వెలసిన శ్రీ సాయిబాబా దేవాలయంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. దేవాలయానికి చేరుకుని శ్రీ సాయిబాబాను దర్శించుకున్న ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన గురుపౌర్ణమి రోజున శిష్యులు తమ గురువుల పట్ల ప్రేమను, భక్తిని వ్యక్తపరుస్తూ తమకు ఎటువంటి షరతులు లేకుండా ప్రేమతో కూడిన ఆశీస్సులను బహుమానాలుగా ఇచ్చినందుకు గురువులకు కృతజ్ఞతలు తెలియజేయటం జరుగుతుందని పేర్కొన్నారు. ఇదిలావుండగా గురుపౌర్ణమిని పురస్కరించుకుని శ్రీ సాయిబాబా, శ్రీ గురుదత్త, శ్రీ వీరబ్రహ్మేంద్ర, శ్రీ అంబాభవాని దేవాలయాల్లో అర్చకులు స్వాముల వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలను చేపడుతూ భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోనూ గురుపౌర్ణమి వేడుకలను నిర్వహించారు. మనిషి జీవన్మరణ అనే అనంతమైన జీవిత చక్రానికి ముగింపు పలికి వ్యక్తి శరీరాన్ని, ఆత్మను భావబందాల పరిమితుల నుండి విముక్తుడిని చేయటానికి సహాయపడే వాడు గురువని పలువురు తెలియజేశారు.

సాయిబాబా దేవాలయంలో పూజలు చేస్తున్న లిఖిత, పామిడి వీరాంజనేయులు.

డి.సి.ఎం.సిఏ బ్యాచ్ ప్రారంభం

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూలై 3 ప్రభాతవార్త

రాయలసీమ సహకార శిక్షణా కేంద్రంలో డిసిఎం సిఏ 8వ బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం లాంచనంగా ప్రారంభించారు. నగరంలోని కొవ్వూరునగర్‌లో వున్న రాయలసీమ సహకార శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా సహకార అధికారి ప్రభాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సహకార సంఘాల్లో పనిచేసే సిబ్బందికి ఈ శిక్షణ ఎంతో అవసరమని శిక్షణ కాలంలో కంప్యూటర్ శిక్షణతో పాటు సహకార రంగానికి సంబంధించిన వివిధ సబ్జెక్టు లను బోధిస్తారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ లి ప్రతినిధి ఫణిరాజ్ మాట్లాడుతూ ఈ శిక్షణ కంప్యూటర్ శిక్షణతో పాటు సహకార రంగానికి సంబంధించిన సహకార చరిత్ర పరపతి బ్యాంకింగ్, మేనేజ్‌మెంట్, లా, అకౌంట్స్, ఆడిట్ మొదలగు సబ్జెక్టులు బోధించడానికి విశేష అనుభవం గల లెక్చరర్స్ వున్నారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా సహకార ఆడిట్ అధికారి నాగరాజు, హిందూపురం డివిజ నల్ సహకార అధికారి రామచంద్రయ్య, ఏడిసిసి బ్యాంకు జిఎం సురేఖరాణి, ఏడిసిసి బ్యాంకు మాజీ సిఇఒ నరసింహారెడ్డి, ఫ్యాకల్టీలు రాజారెడ్డి, మేథిని, తదితరులు పాల్గొన్నారు.

సహకార శిక్షణను ప్రారంభించిన ప్రముఖులు హాజరైన సభ్యులు

ఏం మిస్టర్ అనే పిలుపు దూరమైంది..!

(మొదటి పేజీ తరువాయి) అనంతరం ఆసుపత్రి ఆవరణంలోనే ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు, పోలీసు అధికారులు మృతదేహం వద్ద గౌరవ వందనం సమర్పించి, పోలీసు లాంఛనాలతో ఘనంగా నివాళులు అర్పించారు. పూర్వ సీఐ, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ హాజరై మాటాడుతూ పోలీసు శిక్షణ సమయంలో తాము ఒకే బ్యాచ్‌గా ఉన్నామని, సీఐ ఆనందరావు మృతి పోలీసు వ్యవస్థను తీవ్రంగా కలచివేసిందని ప్రగాఢ సంతాపం ప్రకటించారు. సీఐ తండ్రి కొడుకు మృతదేహంపై పడి "నీవు నాకు వేయాల్సిన దండ..నేను నీకు వేయాల్సిన పరిస్థితి దాపురించిందని"కన్నీటి పర్యంతమయ్యారు.

ఃరాజకీయ రంగు పులుముకున్న సీఐ ఆత్మహత్య : పని ఒత్తిడి తాళలేక సీఐ ఆనందరావు ఆత్మహత్య చేసుకున్నాడనే వాదనలు వినపడిన నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష

జగనన్న సురక్షతో పేదప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సేరువ

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం,జగనన్న సురక్షను పక్కదారి పట్టించేందుకే ప్రతిపక్షాలు కుట్రలు - జగనన్న సురక్షలో అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

జగనన్న సురక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అర్హులైన వారికి పత్రాలు అందజేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, జూలై 03 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్షతో పేదలందరికి ప్రభుత్వ పథకాలు మరిన్నీ అందించడం జరుగుతుందని అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీలోని సచివాలయం3లో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ సుగాలి పద్మావతి అధ్యక్షతన టీం1 అధికారులు శ్రీనివాసరెడ్డి,డిటీ రాజా, ఇన్‌చార్జ్ ఈఓఆర్‌డి నరసింహారెడ్డి నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హాజరై మాట్లాడుతూ ఇప్పటికే గడపగడప మన ప్రభుత్వం కార్యక్ర మంలో ఎదుర్కొన సమస్యలకు పరిష్కారం చూపామని ఇంక ఎక్కడైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కారం కోసం జగనన్న సురక్ష కార్యక్రమంను చేపడుతున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ ఫలాలు అందించడమే సిఎం జగన్‌మో హన్‌రెడ్డి లక్ష్యమన్నారు. జూలై 1 నుంచి నెల రోజుల పాటు చేపట్టనున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలు కుల,ఆదాయ, జనన,మరణ,వివాహ,కుటుంబ సభ్యుల,ధ్రువీకరణ పత్రాలు,మ్యుటేశన్ లావాదేవీలు,ఆధార్‌కు పోన్ నెంబర్ అనుసంధానం, పంట సాగు హక్కు కార్డు,కొత్త రైస్ కార్డు,హౌస్ హోల్డ్ మాపింగ్ వంటి 11 రకాల సేవలు ప్రజలకు ఎటువంటి రుసుం లేకుండా ఉచితంగా అందివడం జరుగుతుందని అందులో భాగంగా నేడు సచివాలయం3 పరిధీలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆదాయ పత్రాలకు 125 మంది,కుల పత్రాలకు 139 ంది,ఆధార్‌కు సోన్ నెంబర్ లింక్‌కు7 మంది ధరఖాస్తు చేసుకోగా వారి అంద ్‌రికి ఉచితంగా ఆ ప్రతాలు అందివడం జరిగిందన్నారు.వీటీ ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.దేశ చరిత్ర లోనే ఏ రాష్ట్రంలో కూడా ఇలా ంటీ సేవలు ఎక్కడా అందించలేదని,ఒక్క ఏపిలో సిఎం జగన్‌మో హన్‌రెడ్డి సారధ్యంలో ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దన్నారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం ఇం తలా ఆలోచిస్తుంటే ప్రతిపక్ష పార్టీ నాయకులు మాత్రంఎక్కడ సిఎం జగన్‌మో హన్‌రెడ్డికి మంచి పేరు వస్తే తమ రాజకీయ మనుగడ లేకుండా పోతుందోనన్న అక్కసుతో ప్రభుత్వంపైన,సిఎం జగన్‌మోహన్‌రెడ్డిపైన తప్పుడు ప్రచారాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జేసి ఎస్ కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాసరెడ్డి,ఎంపిటీసిలు నారాయణమ్మ, మహబూబ్‌బీ,మాజీ ఎంపిటీసి రాఘవరెడ్డి, నగర అధ్యక్షురాలు కృష్ణవేణీ, నాయకులు చంద్రశే ఖర్‌రెడ్డి, సాధిక్, తిరుపతినాయుడు,వెంకటేష్ నాయక్, పరదామ, ఆది, సుధాకర్, నాగరాజు, రామమూర్తి, రాజునాయక్, వార్డు సభ్యులు సిరోమణీ, అంజి, సుభ్రమ్మ, నాగరాజు, గోవింద్,ఏపిఎం నల్లప్ప, సచివాలయ సిబ్బంది,వలంటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

- సాయినాథుని దర్శనం కోసం పోటెత్తిన భక్తులు - సాయినామస్మరణతో మార్మోగిన సాయి సన్నిధి

ప్రత్యేక పూజలు పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

భక్తులకు అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, జులై 3 ప్రభాతవార్త

గురుపౌర్ణమి వేడుకలు ఎంతో వైభవంగా మడకశిర పట్టణంలో వెలసిన సాయిబాబా సన్నిధిలో నయనానందకరంగా నిర్వహించారు. ఉదయం నుంచి 9 గంటల వరకు సాయినాథుని దర్శనం కోసం భక్తులు పోటెత్తడం విశేషం. ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక భక్తులకు వివిధ రకాల వంటకాలతో భోజనం వసతి అనడం కంటే విందు అందించారనడం సబబే అవుతుంది. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఉదయం నుంచి సాయంత్రం వరకు సాయి సన్నిధిలో సేవలు అందించారు. అదే విధంగా మాజీ మంత్రి రఘువీరారెడ్డి, సైతం సాయిని దర్శించుకుని అల్లుడు తిప్పేస్వామితో కలిసి భక్తులకు అన్నం వడ్డించడం విశేషం. మాజీ ఎమ్మెల్యేలు సుధాకర్, వైటి ప్రభాకర్‌రెడ్డి, సైతం ఈ వేడుకల్లో పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు. గురుపౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం సాయిబాబా దేవాలయంలో భక్తులతో కిటకిట లాడాయి. ఉదయం నుంచి సాయినాథుని ప్రత్యేకంగా అలం కరించి, పూజలు నిర్వహించారు. పల్లకి సేవ కొనసాగించారు. గురుపౌర్ణిమ వేడుకలు పండుగలా వైభవంగా నిర్వహించారు. ఆలయాలలో సామూహిక సత్యనారా యణ వ్రతం, విష్ణు సహస్రనామం పారాయణం, సాయి సత్య వ్రతములు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. ఆషాఢ పౌ ్ణమిని గురుపౌర్ణమిగా జరుపుకోవడం భారతీయ సాంస్కృతిలో అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఇందులో భాగంగా ఆద్యాత్మిక సంస్థలు, సాంప్ర దాయాలకు చెందిన వారు తమతమ గురువులను పూజిస్తారు. నీలకం ఠాపురంలోని నీలకంఠేశ్వర దేవాలయంలో వెలసిన షిర్డిసాయి నాథునికి ఉదయం ఐదు గంటలకి సుప్రభాత సేవ కాగడ హారతి పూజలు ప్రారంభ మయ్యాయి. అనంతరం మూల విరాట్‌తో పాటు దత్తాత్రే య స్వామి, వినాయకుడు, దత్త బాణ లింగేశ్వరస్వామికి ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహిం చారు. ఆంజినేయస్వామి, క్షీరాభిషేకం కలశస్థా పన, గంగపూజ మహాగణపతి స్వస్తి వచనం వంటి పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు మంత్ర చరణం నడుమ మహాగణపతి నవగ్రహ మృత్యుంజయ సాయినాథుని దత్తాత్రేయ హోమాలు నిర్వహించారు. మడక శిర పట్టణంలో షిర్డి సాయి నాథుని దర్శనానికి ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉదయం నుండే ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయాల వద్ద ఎలాంటి సంఘటనలు జరగ ్‌కుండా సిఐ సురేష్‌బాబు ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, సభ్యులు గోపి, రమేష్, సన్నీరప్ప, నాగిరెడ్డి, గంగల్వాయిపాలెం ప్రభాకర్‌రెడ్డి, టిడిపి కౌన్సిలర్లు ఉమాశంకర్, మాధవరాజు, ఓబులేసు, లక్ష్మినారాయణ, మనో హర్, డాక్టర్ కృష్ణమూర్తి, అక్కంపల్లి బాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

జాతీయరహదారి గుండా సాగిన టిడిపి భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సుయాత్ర

- జితేంద్రగౌడ్ వర్సెస్ వెంకట‌శివుడుయాదవ్ - టిడిపి బస్సుయాత్రలో బయటపడ్డ అంతర్గత విభేదాలు - జాతీయరహదారి ఇరువైపులా వారి వారి కార్యకర్తలతో నాయకులు - టిడిపి కంచుకోట పామిడిలో పార్టీ నిర్వీర్యం.. కార్యకర్తల్లో మొదలైన అంతర్మధనం

.టిడ్కో గృహాల వద్ద సమావేశంలో మాట్లాడుతున్న పల్లె రఘునాథ్‌రెడ్డి

టిడ్కో గృహాల వద్ద సెల్ఫీ తీసుకుంటున్న టిడిపి నాయకులు.

పామిడి, జులై 03 ప్రభాతవార్త

గత కొన్నేళ్ళుగా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్న అంతర్గత విభేదాలు పామిడి జాతీయరహదారిలో జరిగిన ఆపార్టీ భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర కార్యక్రమంలో బహిర్గతం అయ్యాయి. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అమలైన పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తూ రాబోవు ఎన్నికల్లో పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రస్తుత ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య విధానాలను ఎండగట్టేందుకు గత కొన్నిరో జులుగా ఆపార్టీ ఉమ్మడి జిల్లా నేతలు మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు చేపట్టిన బస్సు యాత్ర సోమవారం పామిడికి చేరుకుంది. పల్లె రఘునాథ్‌రెడ్డి, ఉమా మహేశ్వరనాయుడు తమ తమ వాహనాల్లో పామిడికి చేరుకోగా జిల్లా నాయకగణం గైర్హాజరై వచ్చిన ఖాలీ బస్సుకు స్వాగతం పలికిన ఆపార్టీ కార్యకర్తలు నిరుత్సాహానికి గుయ్యారు. ఇదేక్రమంలో బస్సుయాత్రకు స్వాగతం పలికేందుకు గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, గుంతకల్లు టికెట్టును ఆశిస్తున్న వెంకటశివుడుయాదవ్ వారి వారి అనుచరగణంతో జాతీయరహదారికి ఇరువైపులా క్యాంపులను ఏర్పాటు చేసుకోవటంతో ఎవరివైపు వెళ్ళాలో తెలియక స్థానిక కార్యకర్తల్లో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈనేపద్యంలో జితేంద్రగౌడ్, వెంకటశివు డుయాదవ్ వర్గాల మద్య ఉన్నటువంటి అంతర్గత విభేదాలు కొట్టొచ్చినట్లు బయట పడటం చర్చానీయాంశంగా మారింది. జాతీయరహదారికి ఇరువై పులా పోటాపోటీగా ఆయావర్గాలు ప్లెక్సీలను నెలకొల్పగా వెంకట శివుడు యాదవ్ నారాలోకేష్ ఫోటోను ముద్రించిన జెండాలతో వెంకట శివుడు యాదవ్ అనుచరగణంతో హల్‌చల్ చేయటం ప్రత్యే క ఆకర్శనగా నిలిచింది. పల్లె రఘునాథ్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌నాయుడు పామిడికి చేరుకోగానే జాతీ యరహదారి గుండా కాలినడకన నాయకులు కార్యకర్తలు కలిసి పట్టణ శివారు ప్రాంతంలో టిడిపి హాయంలో నిర్మించిన టిడ్కో గృహాల వద్దకు చేరుకుని సెల్ఫీ దిగారు. టిడిపి ప్రభుత్వం 90 శాతం పూర్తి చేసిన టిడ్కో గృహాలను 10 శాతం పూర్తి చేయకుండా వైసీపీ ప్రభుత్వం మీనవేశాలను లెక్కించస్తుందని ఆరోపించారు. వైసీసీ పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యంగా మారిందని జగన్మోహన్‌రెడ్డి నవర త్నాలు వట్టి బూటకమని ధ్వజమెత్తారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి హం గూ హార్భాటాలపై ఉన్నటువంటి శ్రద్ద ప్రజాభ్యున్నతిపై లేదని జగనన్న కాలనీల్లో అభివృద్ధి శూన్యంగా మారటమే ఇందుకు నిదర్శనం అన్నారు. పేదవాడి సొంతింటి కళ దేవుడెరుగు కానీ అదే పేదవాడి కన్నీళ్ళకు పాలకుల నిర్లక్ష్యవిధానాలే కారణం అయ్యాయన్నారు. ప్రభుత్వ పథకాలన్నీ ప్రచారమాధ్యమాల్లో ప్రకటిం చుకోవటానికే పరిమితమవ్వటం కారణంగా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. ఇప్ప టికైనా ప్రభుత్వం స్పందిం చి టిడ్కో గృహాలను పూర్తి చేసి లబ్దిదారులకు అప్పగించాలని, జగనన్న కాలనీలో ప్రజల అవసరాలకు అనుగుణంగా సౌకర్యాలను కల్పించి ఇళ్ళప ట్టాలు మంజూరైన నిరుపేదలందరికీ గృహాలను నిర్మించి ఇవ్వాలని లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో తగినమూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. నియోజకవర్గ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదిం చుకున్న జితేంద్రగౌడ్, పిజేఆర్ ట్రస్టు ద్వార సామాజిక సేవా కార్య క్రమాలను చేపడుతూ గుంతకల్లు నియోజకవర్గం, జిల్లానే కాక ఇతర జిల్లాల్లో సైతం తన సేవా కార్యక్రమాలను విస్తరిస్తూ ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి, తన పేరుతో ఏర్పాటైన ట్రస్టు ద్వార సామాజిక కార్యక్ర మానలు చేపడుతూ టిడిపి తనకంటూ స్థానాన్ని సంపాదించుకున్న వెంకటశివుడుయాదవ్ తమకే టికెట్ వస్తుందని తమ తమ కార్యకళాపాలను కొనసాగి స్తుండగా గుంతకల్లుకు చెందిన మాజీ ఎమ్మెల్యే పత్తిరాజ్‌గోపాల్ కుమార్తె పత్తి హిమబిందు వైద్యురాలిగా అక్కడ ఓ ప్రైవేట్ నర్సింగ్‌హోమ్‌ను నడుపుకుంటూ సేవా కార్యక్రమాలను చేపడుతున్న ఆమె కూడా గుంతకల్లు టికెట్‌ను ఆశిస్తుంది. పామిడిలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయకుండా ఓ నాయకుని ఇళ్ళు, పంక్షన్‌హాల్స్‌ల్లో పార్టీ కార్యక్రమాలను జరుపుతూ అక్కడి నుండే కార్యాచ ్‌రణను రూపొందిస్తుండటంపై పార్టీలోని అనేకమంది నాయకులు కార్యకర్తల కు రుచించకపోవటం కారణంగా జరుగుతున్న పార్టీ కార్యక్రమాలకు హాజరు కాకుండానే పట్టణంలో జరుగుతున్న పార్టీ కార్యక్రమాల్లో సైతం పాల్గొనకపోవటం ద్వార వర్గ విభేదాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయని చెప్పకనే చెప్పవచ్చు. పార్టీ నాయకుల్లో అం తర్గత కళహాలు రోజురోజుకు అధికమవుతుంటం కారణంగా శ్రేణుల్లో నిస్తేజం నెలకొం టుండగా టిడిపి భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర పామిడిలోకి రాకుండా జాతీయరహదారి గుండా సాగిపోవ టంపై అటు పార్టీ ఇన్‌చార్జ్, జిల్లా అధ్యక్షులపై అక్కడున్న కార్యకర్తలు బహిరంగంగానే మండి పడుతుండం కనిపించటంతో ఒకప్పుడు టిడిపి కంచుకోటగా ఉన్నటువంటి పామిడిలో ఈరోజు పార్టీ కనుమరుగయ్యే పరిస్థితులు దాపురిస్తున్నాయన్నది పలువురి వాదన.

బస్సుయాత్రకు జిల్లా నేత గైర్హాజరులో ఆంతర్యమేమిటి..? తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అమలైన పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తూ రాబోవు ఎన్నికల్లో పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రస్తుత ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య విధానాలను ఎండగట్టాలని అధినేత చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాలను జిల్లా నాయకులు తుంగలో తొక్కుతున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో జరుగుతున్న బస్సుయాత్రకు జిల్లా నాయులు హాజరవ్వకపోవటమే అందుకు నిదర్శనంగా నిలుస్తుంది. దేవుడు వరమిచ్చినప్పటికీ పూజారి కరుణించ డన్నటు టిడిపి పరిస్థితి దాపురించింది. జిల్లా, నియోజకవర్గాల ఇన్‌చార్జుల ందరూ సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య విధానాలను వివరిస్తూనే గత టిడిపి ప్రభుత్వంలో అమలైన పథకాలు సాధిం చిన ప్రగతిని ప్రజలకు తెలియజేయాలని మీకు ఎలాంటి సమస్యలెదురైనా నేనుంటానని చంద్రబాబునాయుడు భరోసా కల్పించినప్పటికీ జిల్లా, నియో జకవర్గ నేతల్లో ఉన్నటువంటి అంతర్గత విభేదాలు ఆయన లక్ష్యాన్ని నీరుగా రుస్తున్నాయన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధిష్టా నవర్గం జిల్లా టిడిపి రాజకీయాలపై దృష్టిని కేంద్రీకరించి జిల్లా నాయకులైన పల్లె రఘునాథ్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌నాయుడు తప్ప మిగిలిన నేతలు ఎందుకు హాజరవ్వలేదు.. వాటికి గల కారణాలను తెలుసుకుంటూ వారి మద్యనున్న వర్గ విభేదాలను రూపుమాపి వారందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి టిడిపిని అధికారంలోకి తీసుకురావటమే లక్ష్యంగా దిశానిర్దేశం చేయాల్సిన అవసరం ఎంతైనావుంది.

శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామికి అన్నాభిషేకం

- స్వామివారిని దర్శించుకుని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

శ్రీబుగ్గరామలింగేశ్వర స్వామికి అన్నాభిషేకం నిర్వహించిన దృశ్యం

శాకాంబరి అలంకారంలో శ్రీరాజ రాజేశ్వరి అమ్మవారు

స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

ఎమ్మెల్యేను ఆశీర్వదిస్తున్న అర్చకులు

తాడిపత్రిఅర్బన్, జూలై 3 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నా నది తీరాన వెలసిన పురా తన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారికి సోమవారం అన్నాభిషేకం నిర్వహించారు. అషాడమాస శుద్ధ పౌర్ణమిని పురస్కరించు కుని రాష్ట్రం, మన గ్రామంలో ఎలాంటి అతివృష్టి, అనావృష్టి లేకుండా పాడి పంటలు, ధన ధాన్య సంవృద్ధితో సకల జనులకు ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలగాలని సంకల్పిస్తూ ఈ కార్య క్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ అర్చకులు శంకరయ్యశర్మ, చంద్రశేఖర్‌శర్మ, మహేష్ శర్మలు తెలియచేశారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే సా్వ మి వారు, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ పివి ఎస్ ఆంజనేయులు, అర్చకులు ఎమ్మెల్యేను శాలువా, పూలమాలతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు, జ్ఞాపిక అందచేసి ఆశీర్వదించారు. పూజల్లో భాగంగా అర్చకులు ఉదయం గణపతి పూజ, పుణ్యా హవచనము, మండపారాధన, మహన్యా సపారా యణము, రుద్రా భిషేకం, అమ్మవారి పంచలోహ విగ్రహానికి పంచామృతాభిషేకం, అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన, స్వామివారికి ప్రదోషపూజా దశవిధ హారతులు తదితర పూజలతో పాటు స్వామి వారికి అన్నా భిషేకం కార్య క్రమాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీరాజరాజేశ్వరి అమ్మవారిని వివిధ రకాల కూం గాయలు, పండ్లతో శాకాంబరిగా అలంకారం చేశారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంత రం హాజరైన భక్తులకు అన్నప్ర సాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శంకరయ్యశర్మ, చంద్రశేఖరశర్మ, మహేష్‌శర్మ, గిరిశర్మ, నందుస్వామి, రవిశర్మ, గంగాధర్‌శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, శ్రీచింతల వేంకట రమణస్వామి ఆలయ కమిటీ చైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి, శివాలయం కమిటీ సభ్యులు రమేష్, హరిప్రసాద్, అం బటి రాఘవేంద్రారెడ్డి, భగీర థమ్మ, లక్ష్మీదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన - ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

కదిరి టౌన్,

జులై 3 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజల వద్దకే పాలన కొనసాగించే విధంగా జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని అందులో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యను పరిష్కరించే విధంగా చొరవ తీసుకుంటున్నామని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని సైదాపురం రెవెన్యూ కాలనీ, ఎన్జీఓ కాలనీ వార్డు సచివాలయాల పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ.. సచివాలయ పరిధిలో నిర్వహిస్తున్న జగ ్‌న్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నియమనిబంధనల ప్రకారం నిర్వహిస్తోందన్నారు. నిర్ణయించిన తేది నాటి నుంచి వాలెంటీర్ ప్రతి గడప ను సందర్శించి ఉచితంగా అందజేస్తున్న 11 రకాల సేవలను ప్రజలకు అవస ్‌రమైన వాటిని నమోదు చేసి సంబంధించిన పత్రాలను అందజేయడం జరుగుతోందన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుని సత్వరమే పరిష్కరించే విధంగా చొరవ తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ నజిమున్నీసా సాధిక్, కమిషనర్ శ్రీహరిబాబు, స్థానిక కౌన్సిలర్లు, అధికారులు, వైకాపా నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాయినాథునికి వెండి కిరీటం సమర్పణ

సాయినాథునికి వెండి కిరీటాన్ని సమర్పిస్తున్న దృశ్యం

గుత్తి, జూలై 3 ప్రభాతవార్త

గుత్తి మున్సిపల్ పరిధిలోని గుత్తిఆర్‌ఎస్ డివిజన్‌లో వెలసిన శ్రీగౌతమేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం శ్రీషిరిడిసాయినాథునికి వెండి కిరీటాన్ని యాడికి మోడల్‌స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడు అబ్దుల ్‌సలాం సమర్పించారు. గురుపౌర్ణమిని పురస్కరిం చుకుని ఆయన కిరీటంతో పాటు వస్త్రాలను దేవస్థాన ప్రధాన ఆచార్యులు విజయన్, అభివృద్ధి కమిటీ నాయకులు శేఖర్‌రెడ్డికి అందచేశారు. ఈ సందర్భంగా సాయిబాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు గావించారు. ఈ కార్ యక్రమంలో వార్త సీనియర్ జర్నలిస్టు అబ్దుల్‌సుబాన్, హుసేన్‌బీ, బేతాపల్లి సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ హసీనా, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చర్చిరోడ్డులో వున్న శ్రీషిరిడి సాయిబాబా దేవస్థానంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అభిషేకాలు, అర్చనలు, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్ యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తదుపరి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై స్వామి వారి విగ్రహం వుంచి గ్రామోత్సవం నిర్వహించారు. మండలంలోని సేవాఘడ్‌లో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. సంత్‌సేవాలాల్ మహారాజ్‌కు ప్రత్యేక పూజలు గావించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

-ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

వృద్ధురాలితో ఎమ్మెల్యే వైవిఆర్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, జూలై 3 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మె ల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని జక్కలచెరువు గ్రామంలో సోమవారం నిర్వహిం చిన గడపగడపకు మన ప్రభుత్వం కార్ యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు ఏవైనా వుంటే వాలంటీర్ల ద్వారా జగనన్న సురక్ష కార్యక్రమంలో నమోదు చేసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో 98 శాతం పూర్తి చేసిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. మరోదఫా జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు వైస్‌చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, మార్కెట్‌యార్డుచైర్మన్ సునీల యాదవ్, సర్పంచు సువాసిని, ఎంపిపి విశాలాక్షి, జెడ్‌టిపిటిసి రాధికా యాదవ్, తహశీల్దార్ మహబూబ్‌బాష, ఎంపిడిఒ శ్రీనివాసులు, వైకాపా మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, క్రషర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్, సంబంధిత అధికారులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నాటా సాహితీ పురస్కారం అందుకున్న డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి

నాటా సాహితీ పురస్కారం అందుకుంటున్న డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి

అనంతపురం, జులై 3 ప్రభాతవార్త బ్యూరో

నార్త్ అమెరికా తెలుగు అసోషియేషన్ (నాటా) మహా సభలలో అనంతపురం నివాసి సాహితీ, సామాజిక రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి నాటా విశిష్ట సాహితీ పురస్కారం అందుకున్నారు. మహాసభలో అవార్డు ప్రధాన ప్రత్యేక కార్యక్రమం నాటా అధ్యక్షులు కొర్స పాటి శ్రీధర్‌రెడ్డి నిర్వహించారు. నాటా వ్యవస్థాపకులు డాక్టర్ ప్రేమ్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. నాటా సలహా మండలి చైర్మన్ డా. ఆదిశేషారెడ్డి, బోర్డు సభ్యులు ఆళ్ల రామిరెడ్డి, గోసాల రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరినాథరెడ్డి చేస్తున్న సాహిత్య కృషిని వివరించారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంత సాంస్కృతిక వికాసానికి చేస్తున్న ప్రయ త్నానికి అభినందించారు. మహా సభలలో భాగంగా కొనసాగిన రాయలసీమ సదస్సులో డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి ముఖ్యవక్తగా పాలొగ్గని, రాయలసీమ చారిత్రక, సాంస్కృతిక వారసత్వం, సమకాలిన సమస్యలపై ప్రసంగించారు. సీమ జనజీవితం నీళ్లతో ముడిపడి ఉందని అందరూ నీళ్ల సాధనకు సిద్దదం కావాలన్నారు. రాయలసీమలో ప్రజా ఉద్య మాలకు, సాంస్కృతిక వికాసానికి, అభివృద్దికి ప్రవాస సీమవా